క్లుప్తంగా

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్అర్బన్: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఓ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఇందూరు శాఖ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇందూర్ విభాగ్ కన్వీనర్ శేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని పాఠశాలలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశించినా వాటిని పట్టించుకోవడం లేదన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. డీఈవో వెంటనే స్పందించి పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సునీల్, దుర్గాదాస్, అభినవ్, తేజ, సుశాంత్, ఇంద్రసేన, వేణు, రంజిత్, రాకేశ్, నవీన్, దినేశ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ రవీందర్ రావు సోమవారం తనిఖీ చేశారు. పరీక్ష గదుల్లో గాలి వెలుతురు సరిగ్గా ఉండేలా చూడాలని, తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



సరుకులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

మోపాల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో రాములు నాయక్ సిబ్బందికి సూచించారు. మోపాల్ మండలంలోని ముదక్‌పల్లిలో ఉన్న ఎస్టీ హాస్టల్‌ను సోమవారం తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీవో కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సూర్య సురేశ్, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



సీసీ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

మోపాల్: మోపాల్ మండలం న్యాల్‌కల్‌లోని బీసీ కాలనీలో రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడంతో పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగా ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ సతీశ్‌రావు, కిరణ్ రావు, చిన్న భోజారావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ రూరల్: ఉగాది పురస్కారాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపకుడు డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సమాజ సేవ,పర్యావరణ పరిరక్షణ,వృద్ధుల, వికలాంగుల,విద్య, వైద్యం,సాహిత్యం,సంగీతం ,నృత్యం,కళలు,క్రీడలు, కరాటే,ఆధ్యాత్మికం, వ్యవసాయం, ఉపాధి కల్పన, నాటకరంగం, టీవీ, సినీరంగాల్లో సేవలందిస్తున్నవారు, ప్రతిభావంతులు పురస్కారాల ఎంపిక కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వారు చేసిన సేవలు, ప్రతిభ గురించి తెలియజేచేసే సర్టిఫికెట్స్,ఫొటోలు, పత్రికల క్లిప్పింగ్స్, గతంలో పొందిన పురస్కారాల సర్టిఫికెట్స్ ఫొటోలు, జిరాక్స్ కాపీలతో పాటు 4 పాస్‌పోర్టు సైజు ఫొటోలను దరఖాస్తుకు జతచేయాలన్నారు. ఈనెల 31లోపు ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి, డోర్ నం 1-20-164 గోకుల్‌నగర్, వెంకటాపురం, పోస్టు: తిరుమలగిరి, సికింద్రాబాద్-15కు దరఖాస్తు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9652347207 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

యువత జీవితాల్లో వికాసం

- నిరుద్యోగులకు 'రాజీవ్ యువ వికాసం పథకం' చక్కటి అవకాశం
- కార్పొరేషన్ల ద్వారా రుణాలు
- ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు







నిజామాబాద్ సిటీ: నిరుద్యోగ యువత ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా యువత తాము ఎంచుకున్న రంగాల్లో స్వయం ఉపాధి పొందేందుకు సబ్సిడీ కింద రుణాలు మంజూరు చేయనుంది. యువతకు స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం అందించనుంది.

ఎవరు దరఖాస్తు చేసుకోవాలి

రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకునేందుకు లబ్ధిదారులు ఎవరెవరు దరఖాస్తు చేసుకోవాలో సూచించారు. ఎస్సీ, ఎస్టీ, ఎంబీసీ, బీసీ, ఎంఎఫ్‌సీ, సీఎంఎఫ్‌సీలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. బీసీ కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేయనున్నారు.

ఆన్‌లైన్‌లోనే..

ఈ పథకం పొందేందుకు అర్హులైన లబ్ధిదారులు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. నేరుగా కార్పొరేషన్‌లలో గాని, మున్సిపల్ కార్పొరేషన్‌లో కానీ నేరుగా దరఖాస్తులు స్వీకరించవు. కేవలం ఆన్‌లైన్‌లో, మీసేవా కేంద్రాల్లో సైతం తమ దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చు.

ఎంతెంత సబ్సిడీ

ఈ పథకంలో ద్వారా లబ్ధిదారులు పొందిన రుణాలకు సబ్సిడీ ఈ విధంగా ఉంటుంది. రూ. ఒక లక్ష రుణానికి 80శాతం సబ్సిడీ, రూ. లక్ష నుంచి రూ. రెండు లక్షల రుణాలకు 70 శాతం సబ్సిడీ, రూ. రెండు లక్షలకు పైగా రుణాలకు 60 శాతం సబ్సిడీ వస్తుంది.

సర్టిఫికెట్లు..

పాస్‌పోర్టు సైజ్‌ఫోటో, ఆధార్ కార్డు, పాన్‌కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఇన్‌కం సర్టిఫికెట్, విద్యార్హతల సర్టిఫికెట్లు, బ్యాంక్ ఖాతా వివరాలు, శిక్షణ సర్టిఫికెట్ తదితర సర్టిఫికెట్లు జత చేయాల్సి ఉంటుంది.

లబ్ధిదారుల ఎంపిక..

యువ వికాసం పథకం పొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను కలెక్టర్ ఎంపిక చేస్తారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలన్నీ ఆయా కార్పొరేషన్లు కలెక్టర్‌కు నివేదిక అందిస్తారు. కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ లబ్ధిదారుల ఎంపికను నిర్ణయిస్తుంది. కుటుంబంలో ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఖరారు కాని విధి విధానాలు

ప్రభుత్వం ఇంకా పూర్తి విధి విధానాలు ఖరారు చేయలేదు. ఎంతమంది దరఖాస్తు చేసుకోవాలి. వయోపరిమితి, ఎంతమందికి రుణాలు మంజూరు చేస్తారు వంటి పలు అంశాలపై ఇంకా పూర్తిస్థాయి వివరణ పొందు పరచలేదు. ప్రస్తుతం యువత యువ వికాసం పథకం పొందేందుకు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నారు.

ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్: గిరిరాజ్ కళాశాల ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేశ్వర్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిరాజ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఎస్సీ హాస్టల్ చాలా ఏళ్ల క్రితం కట్టిందని, ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరిందన్నారు. వెంటనే నూతన భవనం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మనోజ్, సాయికిరణ్, గౌతం, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది హత్య హేయమైన చర్య

ఖలీల్‌వాడి: రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాది ఎర్రబాపు హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించే న్యాయవాదులు ఇలాంటి దాడులకు గురికావడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. న్యాయవాది హత్య న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. హత్య ఘటనపై త్వరితగతిన నేర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎర్రబాపు కుటుంబానికి న్యాయవాద సమాజం అండగా ఉంటుందని అన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి

నిజామాబాద్ సిటీ: న్యాయవాది ఎర్రబాపు హత్యను లీగల్‌సెల్ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు దయాకర్‌గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన న్యాయవాది ఎర్రబాపును దుండగులు హత్యచేశారన్నారు. న్యాయవాది హత్య న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. న్యాయవాదులపై దాడులుచేసేవారిని కఠినంగా శిక్షించాలన్నారు. టీపీసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని త్వరలో కలుస్తామన్నారు. న్యాయవాదిని హత్యచేసిన నిందులను ప్రత్యేక కోర్టుద్వారా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీ పార్లమెంట్ మార్చ్‌లో జిల్లా నాయకులు



నిజామాబాద్ అర్బన్: బీజేపీ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఇండి కూటమి చేపట్టిన నిరసనలో ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం, యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ నాయకులను అరెస్ట్ చేసి విడుదల చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకట స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణురాజ్, రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం మోహన్

నిజామాబాద్ రూరల్: మానవ అక్రమ రవాణాను నివారించే అంశంపై మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని మోపాల్ మండల ఏపీఎం మోహన్, రూరల్ డీఆర్‌డీవో ఏపీఎం సరోజిని పేర్కొన్నారు. రూరల్ మండల పరిధిలోని పాంగ్రా శివారులో సోమవారం మండల సమాఖ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవుల అక్రమ రవాణా, సామాజిక సేవ, సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలపై మోపాల్ మండలంలోని 27 గ్రామ సంఘాల అధ్యక్షులకు శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా గ్రామంలో ప్రతి సంఘ సభ్యులకు వివరాలు అందించాలన్నారు. రూరల్ మండల పరిధిలో 23 మహిళా సంఘాలకు ఏపీఎం సరోజిని మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రూరల్ ఏపీఎం మహేశ్, ప్రధాన కార్యదర్శులు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నుడా చైర్మన్‌ను కలిసిన మాజీ డైరెక్టర్



నుడా చైర్మన్‌ను సన్మానిస్తున్న సంతోష్

నిజామాబాద్ రూరల్: నుడా చైర్మన్ కేశవేణును మాజీ డైరెక్టర్ ముస్కె సంతోష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే ఒకటో డివిజన్ అభివృద్ధి పనుల గురించి చర్చించారు. దుబ్బా బైపాస్ చౌరస్తాలో ప్రధాన కూడలి నిర్మించాలని, ఖానాపూర్‌లోని అతి పురాతనమైన రేణుక ఎల్లమ్మ మాత ఆలయం, కోనేరును పునరుద్ధరించాలని, కాలూరు, ఖానాపూర్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్‌బాబు

నిజామాబాద్ అర్బన్: భగత్ సింగ్ బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి రమేశ్ బాబు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాందేవ్‌వాడలోని కార్యాలయం నుంచి అర్సపల్లి భగత్‌సింగ్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశంగా బోధించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాచకొండ విఘ్నేశ్, దీపిక, దినేశ్, చక్రి, రాజు, కిరణ్, వివేక్, సుశాంత్, రాము, రమేశ్, సుజాత, సిర్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం ఫుల్.. సౌకర్యాలు నిల్

- ఇరుకు స్థలంలోనే సంతల నిర్వహణ
- ప్రజలు, మూగజీవాలకు తప్పని తిప్పలు



సంత ప్రాంగణంలోని వాటర్ ట్యాంక్ దుస్థితి



ఇరుకు స్థలంలో కొనసాగుతున్న మేకల సంత

నవీపేట : మండల కేంద్రంలో నడి బొడ్డున ఉన్న సంత ప్రాంగణంలో ప్రతి శుక్రవారం వారాంతపు కూరగాయలు, ప్రతి శనివారం ఉత్తర తెలంగాణలో పేరుగాంచిన మేకల సంతలు జరుగుతాయి. ఆరెకరాల సంత ప్రాంగణం మీద నేటికీ కబ్జాదారుల కన్ను పడుతూనే ఉంది. అధికారుల అలసత్వం..పాలకుల నిర్లక్ష్యం..వెరసి ఆరెకరాల సంత ప్రాంగణం కాస్త మూడెకరాలకు కుచించుకుపోయింది. ప్రతి యేటా ఈ రెండు వేలం పాటలకు అధికారికంగా వేలం నిర్వహిస్తూ ఇక్కడే సంతలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది రూ.లక్షల్లో ఆదాయం సమకూరుస్తున్న సంతపై పాలకవర్గాలు, అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. సంతలో కనీసం తాగు నీటి సౌకర్యం లేదు. సంత జరిగే రోజున తాత్కాలికంగా నీటి డబ్బాలలో తాగునీటిని సరఫరా చేస్తున్నారు. సంత ప్రాంగణం ఇరుకుగా ఉండటంతో పార్కింగ్ సమస్య తలెత్తుతోంది. పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో క్రయవిక్రయాలు రెట్టింపవడంతో ఈ సమస్య తీవ్రం అవుతుంది.

సాటాపూర్ టు నవీపేట..

రెండు దశాబ్దాల కిందట రెంజల్ మండలంలోని సాటాపూర్‌లో కొనసాగే మేకల సంతలో సమస్యలు పరిష్కారం కావడం లేదని విసుగుచెందిన వ్యాపారులు ప్రత్యామ్నాయం వైపు చూశారు. అప్పుడే నవీపేటకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఇక్కడికి మార్చారు. సాటాపూర్ వీడీసీ ప్రతినిధులు కోర్టును ఆశ్రయించడంతో కొన్నేళ్లు అనధికారికంగా వేలం నిర్వహించి సంతను నడిపారు. నవీపేటకు అనుకూలంగా కోర్టు తీర్పు రావడంతో కొన్నేళ్ల నుంచి అధికారికంగా వేలం నిర్వహిస్తున్నారు.

ప్రాంగణాన్ని మార్చాలని స్థానికుల డిమాండ్

ఈ సంతలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంత ప్రాంగణం చుట్టూ ఆర్టీసీ బస్టాండ్, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, ప్రధాన వ్యాపార కూడళ్లు, జనావాసాలు ఉండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వర్షాకాలంలో ఈ సంతతో వ్యాధులు ప్రబలుతున్నాయని కొందరు గతంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటి కలెక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ స్థలాన్ని మార్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ ఆమె బదిలీపై వెళ్లడంతో సమస్య మళ్లీ మొదటికే వచ్చింది. కానీ ఇటీవల నిర్వహించిన వేలం పాటలను స్థానిక నాయకులు, యువకులు ఆరంభంలో అడ్డుకున్నారు. సంతను వేరే చోటుకు మార్చాలని నినాదాలు చేశారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు.

సంతలకు వచ్చిన ఆదాయం (రూ.లక్షల్లో)

క్రస	సంత పేరు	2022-23	2023-24	2024-25	2025-26
1.	మేకల సంత	33,70,000	55,16,000	40,51,000	61,31,000
2.	కూరగాయల సంత	10,64,000	15,00,000	5,19,000	14,01,000

అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



సంతలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. వ్యాపారులు, వినియోగదారులు, ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తాం. సంతలో శాశ్వత తాగునీటి సౌకర్యాలను కల్పిస్తాం. ఆవరణలో సీసీ వేస్తే జీవాల రెట్టలకు ఇబ్బంది అవుతుందని వేయలేదు. ఆశానగర్, నవీపేట, పోతంగల్ శివారులో మూడు ప్రదేశాలను ప్రతిపాదించాం.

–రవీందర్ నాయక్, జీపీ కార్యదర్శి, నవీపేట

సంత ప్రాంగణాన్ని మార్చాలి



ప్రతి శనివారం వాహనాలు, వ్యాపారులు, వినియోగదారులు, జీవాల సంఖ్య పెరుగుతూనే ఉంది. ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాలంటే చాలా కష్టం అవుతోంది. సంత ప్రాంగణాన్ని వేరే చోటుకు మార్చాలని అధికారులను నిలదీయగా మారుస్తామని హామీ ఇచ్చారు. మార్చకపోతే మళ్లీ ఆందోళన చేస్తాం.

– బూనాది ప్రవీణ్, యువకుడు, నవీపేట

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,500	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	83,527	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	140
	(కిలోకు)	లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	75
బీరకాయ	50	75	దోసకాయ	30	50
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	60	గోబిపువ్వు	10	20
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	10	20	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	50	75
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 కోర్ట్ 1.40, 7.30, 10.30
ఆర్టిస్ట్(తెలుగు)-4.35
స్క్రీన్-2 ఎవడే సుబ్రహ్మణ్యం 10.50, 4.30
పెళ్లికాని ప్రసాద్ 1.40, 7.30
స్క్రీన్-3 ఎవడే సుబ్రమణ్యం(తెలుగు)-1.30
ఆర్టిస్ట్(తెలుగు)-7.30-సలార్-పార్ట్-1(తెలుగు)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఛావా 10.00, 4.45, 10.45
అనగనగా ఆస్ట్రేలియాలో-1.20 షణ్ముక-8.05
స్క్రీన్-2 కోర్ట్-10.05, 4.30, 7.35, 10.40
ఛావా(హిందీ)-1.10
స్క్రీన్-3 కిస్ కిస్ కిస్సిక్-11.00, 7.30
షణ్ముక-1.50 – ఆర్టిస్ట్-4.30, 10.20
స్క్రీన్ -4 సలార్-పార్ట్-1-10.20, 4.25, 10.30 పెళ్లికాని ప్రసాద్-1.50, 7.55
లలితామహల్ కోర్ట్, దేవి పెళ్లికానిప్రసాద్
నటరాజ్ షణ్ముక, విజయ్ సలార్